


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి - 04 సంచిక - 263 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 23 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక



**తిరువనంతపురం,అక్షర విజేత,**
కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక

## అధ్యక్ష తరహా పాలనల కోసమే జమిలి : రాఘవులు


2 లో..

**హైదరాబాద్,అక్షర విజేత,**
అధ్యక్షతరహా పాలన వైపు మోడీ అడుగులు వేస్తున్నారని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. జమిలి ఎన్నికల ఉద్దేశ్యం అదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకురావాలని చూస్తోందని.. దీని వల్ల చాలా ప్రమాదం ఉందని రాఘవులు ఆరోపించారు. ఒకే దేశం ఒకే ఎన్నికను దేశంలోని అనేక

# భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు


2 లో..

- 1995లోనే విజన్ 20 గురించి చెప్పారు
- ఆనాడు బాబు కృషి వల్లనే హైదరాబాద్ అభివృద్ధి
- ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గురించి ఆలోచన చేస్తున్నారు
- టెక్నాలజీ అభివృద్ధిపై బాబు ఎప్పుడూ విజినరియే
- డ్రోన్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి రామ్మోమన్ పొగడ్తలు



**అక్షర విజేత, అమరావతి,**
సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటారని, భవిష్యత్ ఎలా ఉంటుందో ముందే ఊహిస్తారని డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు. దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల

# బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

**హైదరాబాద్ అక్షర విజేత,**
ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని..


2 లో..

## అద్వానీకి బిజెపి క్రియాశీలక సభ్యత్వం

- పురందేశ్వరి


2

**న్యూఢిల్లీ, అక్షర విజేత,**
బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వాణి కి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని మంగళవారంనాడు అందజేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పురందీశ్వరి సహా పార్టీ సీనియర్ నేతలు అద్వాణీ నివాసానికి చేరుకుని ఆయనకు పార్టీ యాక్టివ్ మెంబర్‌షిప్ అందజేశారు. గౌరవసూచకంగా ఆయనను సన్మానించారు. బీజేపీ అగ్రనేత అయిన ఎల్‌కే అద్వాణి 1927 నవంబర్ 8న జన్మించారు. 1942 వలంటీర్‌గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో చేరారు. 1986 నుంచి 1990 వరకూ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేశారు. ఆ తర్వాత 1993 నుంచి 1998

### బిజెపి ర్యాలీలో

# దుండగులు చేరారు

## వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్హైదరాబాద్,అక్టోబర్22(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు.ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

## అధ్యక్ష తరహా పాలనల కోసమే జమిలి : రాఘవులు

పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. జమిలి ఎన్నికల వల్ల ఖర్చు తగ్గిపోతుందనేది బూటకమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 'ఒకే దేశం- ఒకే ఎన్నికను వ్యతిరేకించండి' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మోదీ సర్కార్పై మండిపడ్డారు. అభివృద్ధికి ఎన్నికల కోడ్కు ముడిపెట్టడం దుర్మార్గమని నిప్పులు చెరిగారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను రద్దు చేసే హక్కు ప్రజలకే ఉంటుంది తప్ప.. ప్రధాని మోదీకి లేదంటూ ధ్వజమెత్తారు. ఒకే దేశం ఒకే ఎన్నిక తర్వాత అధ్యక్ష తరహా పాలన వస్తుందన్నారు.

### నేడు వయనాడ్లో

# ప్రియాంక నామినేషన్

నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్గాంధీ వాయనాడ్కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

### అద్వానీకి బిజెపి

## క్రియాశీలక సభ్యత్వం

వరకు, 2004 నుంచి 2005 వరకూ కూడా పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖని నిర్వహించారు. 2024లో ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. కాగా, బీజేపీ రెండు విడతలుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా 10 కోట్లకు పైగా సభ్యత్వ నమోదు జరిగింది. గత సెప్టెంబర్ 2న బీజేపీ-2024 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టారు. పార్టీ సభ్యత్వ రెన్యువల్ సర్టిఫికెట్ను జేపీ నడ్డా చేతులమీదుగా మోదీ అందుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక తంతు కాదని, కుటుంబసభ్యుల విస్తరణ అని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు

ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. డ్రోన్లో వర్టికల్ టేకాఫ్ అండ్ తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని..

భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. డ్రోన్ నెట్వర్క్లో ఎంతో పొటన్షియల్

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

- ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు
- కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం







**రాజంపేట,అక్షర విజేత,**

యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వౌమ్యనాధస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

### రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్షర విజేత,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్లో 16వ బ్రిక్స్ సమ్మిట్లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి అధిక నిధులు తీసుకొస్తా

**-ఎంపీ రామసహాయం రఘురా రెడ్డి**

**- హాస్పిటల్ పరిశీలన, మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులతో భేటీ**





**అక్షర విజేత ఖమ్మం :**
ఉభయ జిల్లాల ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందించేలా ఖమ్మంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హాస్పిటల్ ను సందర్శించి.. వార్డులను పరిశీలించారు. పై కప్పు కురుస్తుందని తెలుసుకొని అక్కడికి వెళ్లి చూశారు. అనతరం మెడికల్ సూపరి%శీ%టె%శీ%డెంట్ కిరణ్ కుమార్ చాంబర్లో వైద్యులతో సమావేశమయ్యారు. 570 బెడ్లు ఉండి, రోజుకు 2000మంది ఓపీ పేషంట్లు వస్తున్నారని ఈ సందర్భంగా వారు ఎంపీకి తెలిపారు. వైద్య విధాన పరిషత్ వైద్య కళాశాల ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేరని వివరించారు. స్పందించిన ఎంపీ రఘు రాం రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి, హెల్త్ మినిష్టర్ దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తామన్నారు. హాస్పిటల్ అవసరాల కోసం నాలుగు ఫ్రీజర్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అలాగే టీఎస్ఎంఎస్ఐడీసీ సంస్థ ఇంజనీర్తో ఎంపీ ఫోన్లో మాట్లాడి..త్వరితగతిన మరమ్మతులు చేపట్టి, రోగులకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చావా శివరామకృష్ణ, నాయకులు మిక్కిలినేని నరేందర్, ఇమామ్ భాయ్ , దుంపల రవి, రామకృష్ణా రెడ్డి, శ్రీఖళా, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను పనిలో పెట్టుకున్న సదరు వ్యక్తిని శిక్షించాలి

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్మిక శాఖ సహాయక జిల్లా నోడల్ అధికారి గారికి వినతి పత్రం అందజేసిన ఎన్.హెచ్.పి.ఎస్ నాయకులు

**అక్షర విజేత మల్దకల్**
గత 2నెలల క్రితం బంగారం పోయిందని అన్యాయంగా జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై దొంగతనం కేసు మోపి అట్టి బంగారం మళ్లీ దొరికిందని మైనర్ బాలికను ఇంటికి పంపించిన వారే మళ్లీ ఆ యొక్క బంగారం ఇంకా పోయిందని 10రోజుల క్రితం ఈ ఘటన జోగులాంబ గద్వాల పట్టణంలో జరిగితే మల్దకల్ పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేసిన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిని చట్టపరంగా శిక్షించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్మిక శాఖ సహాయక జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ మైనర్ బాలికపై అన్యాయంగా దొంగతనం కేసు మోపి మైనర్ బాలిక యొక్క ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ ఘటన గద్వాల పట్టణ కేంద్రంలో జరిగితే మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం మొదటి తప్పు అయితే నాపై అనవసరంగా చేయని తప్పును నాపై నేరం మోపినారని మైనర్ బాలిక భయపడి ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణమైన సదరు సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి ని



కఠినంగా శిక్షించాలని అలాగే ఈ ఆత్మహత్యాయత్నం వెనుక అనేక కోణాలు ఉన్నాయని ఈ విషయంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని కార్మిక శాఖ సహాయ అధికారికి అందజేశారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రంగస్వామి వెంకట్రాములు గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్ మల్దకల్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల:చిన్నోనిపల్లి రిజర్వాయర్ పైన అవగాహన లేని నాయకుడు ఆరోపణ చేస్తే విడ్డూరంగా ఉంది..

**- గద్వాలలో కొత్త కొత్త టూరిస్టు నాయకులు....**

**-రిజర్వాయర్ల పైన గద్వాల నియోజకవర్గం పైన అవగాహన లేని నాయకుడు ఆరోపణ చేయడం ఇకనైనా మానుకోండి తస్మా జాగ్రత్త .**

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**
గద్వాల జిల్లా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు గట్టు మండల మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో సమావేశం ఏర్పాటు చేశారు.- మాజీ ఎంపీపీ విజయ్ మాట్లాడుతూ. గద్వాల నియోజకవర్గం లో కొత్త కొత్త నాయకులు గద్వాల నియోజకవర్గం పైన గద్వాలలోని గట్టు మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ పైన ఎలాంటి అవగాహన లేని వ్యక్తులు చిన్నోనిపల్లి రిజర్వాయర్ల పై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ 2005 సంవత్సరంలో నెట్టెంపాడు ప్రాజెక్టు భాగంగా చిన్నంపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయడం జరిగింది అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాములో అప్పటి శాసన సభ్యురాలు డీకే అరుణ మ్మ ఆధ్వర్యంలో చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభం కావడం చిన్నోని పల్లి రిజర్వాయి పైన ఎలాంటి సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యే పైన ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని సూచించారు. రిజర్వాయర్లో మొత్తం ఐదు గ్రామాల కలిపి 2400 ఎకరాలక పట్టా భూములకు 2006. 07 సంవత్సరంలోనే భూపరిహారం వచ్చింది అందులో ఇంకా ప్రభుత్వ అసైన్మెంట్ భూమి దాదాపు130 ఎకరాల భూమి రిజర్వాయర్లో ముప్పున గురైంది ఇప్పటివరకు కోర్టు ద్వారా 68 ఎకరాలకు భూ పరిహారం రావడం జరిగింది 62 ఎకరాలకు పరిహారం రావలసి ఉన్నది దానికే 244 ఎకరాలకు అవార్డు సిద్ధమైందని అనవసరమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమన్నసం ఇటువంటి అన్ని తప్పుడు ఆరోపణలు చేయడం సమన్యసం కాదు భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేయకుండా ఉండాలని సూచించారు ఈ విషయాలపై అక్కడ జరిగిన సంఘటనపై ఎలాంటి అవగాహన లేకుండా 244 ఎకరాలకు అవార్డులు సిద్ధమయ్యాయని తప్పుడు ఆరోటణం చేయడమే కాకుండా ఎమ్మెల్యే పైన దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.నీ రాజకీయ లబ్ధి కోసం అమాయకులైన చిన్నోనిపల్లి రైతులను వాడుకోవడం సరైనది కాదు చిన్నోనిపల్లి రైతులను గత పది సంవత్సరాలుగా వివిధ రకాల నాయకులు రకరకాల వేషాలతో చిన్నోనిపల్లి రైతులను వాడుకొని వారి రాజకీయ లబ్ధి కోసం వారి జీవితాలను ఆగం పట్టించడం సరైనది కాదు ఇకనైనా మీ రాజకీయ లబ్ధి కోసం అమాయకులైన రైతులను వాడుకోవడం మానుకోండి ఏదైనా ఉంటే ప్రజల మన్నెల పొందాలంటే ప్రజలకు మేలు జరిగే పనులను చేసి ప్రజలకు ప్రజల మందనను పొంది వారికి అండగా నిలవండి అప్పుడే నిజమైన రాజకీయ నాయకుడిగా ఎదగడానికి ప్రజలు కూడా అవకాశం కల్పిస్తారు ఇలా కాకుండా తప్పుడు ఆరోపణ చేస్తూ ప్రజలకు తప్పుదారి పట్టిస్తూ లేని లేని మాయ మాటలు చెప్పి అమాయకమైన ప్రజలను తప్పుడు ఆరోపణలు చేసే విధంగా ఎలాంటి సంబంధం లేని మంత్రి పైన ఎమ్మెల్యే పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ వారిని నిందించడం సరైన పద్ధతి కాదని సూచించారు. 244 ఎకరాలు కాదు కేవలం నాలుగు ఎకరాలైన అవార్డు పొందారని నిరూపిస్తే మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.గతంలో అకాల వర్షంలో పడినప్పుడు గ్రామంలోకి నీరు వచ్చినప్పుడు చిన్నోనిపల్లి గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాడు ఆనాడు ఇప్పుడు మాట్లాడే నాయకుడు ఆ నాయకుడు క ఆ గ్రామం వైపు చూడలేదు ఎమ్మెల్యే నా ప్రాంతంలో నా నియోజకవర్గ ప్రజలు అని వారికి అండగా నిలిచారు అధికారులతో మాట్లాడి చిన్నోనిపల్లి నిర్వాహసలకు ఆర్ ఆర్ సెంటర్ లోను అన్నిమౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటుచేసి వారికి వెన్నంటుగా ఉంది ప్రతి ఒక్క రైతును కాపాడుకుంటానని చెప్పి కలెక్టర్ తో ఆర్డీవో తో ఇతర అధికారులతో మాట్లాడి తక్షణ చిన్నోనిపల్లి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది ఆర్ అండ్ ఆర్ సెంటర్లో తాగునీరు సౌకర్యం, విద్యుత్ సరఫరా, అందించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అండగా నిలిచిన నాయకుడు మా ఎమ్మెల్యే ని పేర్కొన్నారు.గద్వాల నియోజకవర్గం పైన గాని గట్టు మండలం చిన్నోని పల్లి పైన గాని ఎలాంటి అవగాహన లేని టూరిస్ట్ నాయకుడివి నువ్వు గద్వాల నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మేము చిన్నోనిపల్లి గ్రామస్తుల పరిస్థితుల గురించి అంత అవగాహన ఉన్న వ్యక్తులం అందుకోసం చిన్నోనిపల్లి గ్రామంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నుంచి రావాల్సిన నష్టపరిహారాలు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని కూడా పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని చిన్నోనిపల్లి ఆర్%ఖుఅం%ఆర్ సెంటర్లో నిర్వాసితులకు అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది త్వరలో కూడా వారికి కూడా ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత మాది మా ఎమ్మెల్యే ని తెలిపారు. ఇకనైనా మానుకో నీ రాజకీయ లబ్ధి కోసం అమాయకులైన రైతులతో అడ్డం పెట్టుకొని రాజకీయ ఎదగాలని ఆలోచన మానుకో ఖబర్దార్ అని హెచ్చరించారు.

– జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాట్లాడుతూ చిన్నోనిపల్లి రిజర్వాయర్ పైన ఎమ్మెల్యే పైన తప్పుడు ఆరోపణ చేయడం సరైన పద్ధతి కాదు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి నిర్మాణమైన చిన్నోనిపల్లి రిజర్వాయర్లో ఎన్ని ప్రభుత్వ భూములు రైతులకు ఇవ్వడం జరిగిందో తెలుసా.ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ ఎమ్మెల్యే పైన చిన్ననిపల్లి రిజర్వాయర్ పైన తప్పుడు ఆరోపణ చేయడం సరైనది కాదు అని సూచించారు. చిన్ననపల్లి భూసేకరణలో ఎమ్మెల్యే డబ్బులు తీసుకున్నారని తప్పుడు ఆరోపణ చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు ఎక్కడైనా ఎమ్మెల్యే ఏ ఒకరితో అయినా డబ్బులు తీసుకున్నారని నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని హెచ్చరించారు. ఎమ్మెల్యే తాను పార్టీ మారింది తన సొంత లాభం కోసం కాదు గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం గద్వాల నియోజకవర్గం ప్రజల క్షేమం కోసం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గద్వాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి వైపుగా తీసుకువెళ్లాలని దృష్టితో దూర దృష్టి ఆలోచనతో ఎమ్మెల్యే పార్టీ మారడం జరిగింది . బిడ్డ ఖబర్దార్ ఇకనైనా నీ వేషాలు మానుకో లేకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు ముని చంద్ర గౌడ్ యు శ్రీనివాసులు హనుమంత్ రెడ్డి వాగుబాయి వీరన్న దాసరి బజారి అంతంపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ భూ నిర్వాసిత రైతులు చిన్న భీమన్న సామేలు మధుకర్ వీరేషు శేషన్న తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో దారుణాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు జనసేన పార్టీ సేవలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో దారుణాలకు వడిగడుతున్న పట్టించుకోకుండా అధికారులు మాకేమీ ఎరగనట్టుగా ఉన్నారు. 9 నెల గర్భవతిని ఆపరేషన్ థియేటర్లో ఏదో ఇంజక్షన్ ఇవ్వడంతో కడుపు ఉబ్బి కోమలో వెళ్లిపోవడం జరిగింది అక్కడున్న సిబ్బందిలు డాక్టర్లు గర్భవతితో ఉన్న ఇందుకు విడిచిపెట్టి వెళ్లిపోవడం జరిగింది కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లి డెలివరీ చేయించగా ప్రైవేట్ హాస్పిటల్ డాక్టరు ఈ బేబీకి తల్లికి చాలా సీరియస్ ఉంది చెప్పడంతో వెంటనే హైదరాబాద్ పారమిత హాస్పిటల్ కు తీసుకువెళ్లారు ఇప్పటికీ 45 రోజులు గడుస్తున్నా 10 లక్షలు ఖర్చయినా బేబీ ఇంకా కోమలోనే ఉంది. ఇట్టి ఇంజక్షన్ ఇచ్చిన డాక్టర్ మరియు నిర్లక్ష్యం వహించినటువంటి సిబ్బందులు కఠిన చర్యలు తీసుకోవాలని సూపర్డెంట్ మంగుతా నాయక్ వినతి పత్రం ఇచ్చి వారం రోజులు గడుస్తున్న పట్టించుకోకుండా ఉండడం బాధాకరం వెంటనే ఈ విషయాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్ తెలియజేయడంతో తన టీం సభ్యులతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని సూపరెంట్ ఇన్చార్జ్ మంగుతా నాయక్ అడగడంతో తన ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం పోలీస్ అధికారులకు ఫోన్ చేసి బెదిరించడం ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో ఉద్రిక్తం ఏర్పడింది వెంకటయ్య బీసీ సంఘం నాయకులు మరియు అన్ని కుల సంఘ నాయకులు రావడంతో రెండు రోజులు గడువు ఇవ్వమని ఎంక్వయిరీ చేస్తా అని చెప్పడంతో సర్దుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని కొర్ర సుధాకర్ వైఫ్ ఆఫ్ ఇందుకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరారు ఇట్టి విషయాన్ని డాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే మాత్రం రాస్తారోకలు ధర్నాలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ నాయకులు మంగు నాయక్ శ్రీను నాయక్ బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభు ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం( శ్రీ శేషాద్రి ఆటో ఫీల్స్ )ఎదులాపురం హెచ్ పి పెట్రోల్ బంక్ కు ప్రథమ స్థానం-)





**అక్షర విజేత ఖమ్మం :-**
శ్రీ శేషాద్రి ఆటో పిల్స్ 2023-24 సంవత్సరం గాను 11 జిల్లాల రీజనల్ వరంగల్ రీజనల్ లో నాణ్యత పరిశుభ్రత సేల్స్ అమ్మకాలలో ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్పిసిఎల్ జోనల్ హెడ్ జిఎం బన్నీ సి తెలియజేసినారు. గత 20 సంవత్సరాల శేషాద్రి ఆటో ఫీల్స్ ప్రతి సంవత్సరము ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో పాటు పరిశుభ్రత సేల్స్ విభాగంలో ప్రథమ స్థానంలో శుభ సూచకమని అన్నారు సి ఆర్ ఎం నఫ్సద్ సేల్స్ ఆఫీసర్ఐ. సమ్మయ్య హెచ్పిసిఎల్ నాగబత్తి రవిని సన్మానించి నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు అత్యంత నమ్మకంతో ప్రమాణాలతో నడుస్తుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో రాయల భాస్కర్ బంకు సిబ్బందు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.

## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరుఅదుపులో పెట్టుకోవాలి. చచ్చిపోయిన బీఆర్ఎస్ అని పిచ్చికుతాలు కూస్తున్నారు. మారొక సారి బీఆర్ఎస్ పార్టీని గాని, నాయకులని గాని అనుచిత వాఖ్యలు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు, ఎలక్షన్ ముందు మీరు ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయండి అన్నారు. కేవలం ఉచిత బస్సు తప్ప మారె ఇతర పథకలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలం నెట్టుకోస్తున్నారు. ఇంకొక సారి మా నాయకుడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజా నాయకుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని కానీ, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పై పిచ్చికుతాలు కుస్తే నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు తరిమితరికికొడతారు. మేము దసరా సమ్మేళన పెట్టుకుంటే పనికిమాలిన కార్యక్రమం అని రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని రాష్ట్ర ప్రజాలకు బీఆర్ఎస్ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని లేని యెడల రానున్న రోజులో తగిన గుణపాఠం చెపుతాము అని తీవ్రంగా మండిపడ్డారు.



# రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలి

## రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయాలి

**అక్షర విజేత, కొమురవెల్లి:**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గురువన్నపేట సిపిఎం పార్టీ శాఖ సభకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ చేయలేదని రేవంత్ రెడ్డి సర్కారు రైతులను మోసం చేస్తుందని, రైతులకు రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి అనేక కొర్రీలు పెడుతూ 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసి రైతులను దగా చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు రుణమాఫీ డబ్బులు వారి ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మరో వాగ్దానం సన్నాయి దొడ్డి ఈ వడ్లకు క్వింటాలకు 5 వందల రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న రకం వడ్లకే బోనస్ ఇస్తామని మాట తప్పుతుందని ఆయన మండిపడ్డారు, ఇప్పుడు ప్రస్తుతం సన్న వడ్లకే 5 వందల బోనస్ ఇస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదని అన్ని రకాల కు 5 వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే ప్రజలను రైతులను ఏకం చేసి సమస్యలు పరిష్కారమయ్యే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.



గురవన్నపేట గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య సిసి రోడ్లు అన్ని వార్డుల లో పోయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువన్నపేట ఫారెస్ట్ లోపల నుండి నుండి బబ్బాయిపల్లి రోడ్డు వరకు తారు రోడ్డు వేయాలని వారు అన్నారు అనంతరం సిపిఎం పార్టీ గురువన్నపేట శాఖ కార్యదర్శిగా తడకపెల్లి శ్రీనివాసుని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ శాఖ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు తాడూరి రవీందర్ మండల నాయకులు తేలు ఇస్తారి, గ్రామ నాయకులు కృష్ణ అన్నె బోయిన ఐలయ్య ఎల్లయ్య చర్ల బిక్షపతి కనకయ్య గౌడ్ బరిగే రాములు కురుమ యాదగిరి తేలు చంద్రం బచ్చలి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**అక్షర విజేత, కొమురవెల్లి:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, సిబ్బందితో కలసి ఓపెన్ హౌస్ కార్యక్రమం మంగళవారం రోజు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలీస్ స్టేషన్ ఫంక్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, రైటర్ రూమ్, లాకప్, రిసెప్షన్, పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, నూతన చట్టాల గురించి, టెక్నాలజీ గురించి, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణ గురించి ఎల్లవేళలా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏదైనా రక్షణ అవసరం ఉంటే పోలీసుల సహాయం కావాలనుకుంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు.





## నూతన మార్కెట్ అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక.కలెక్టర్ ను సత్కరించిన చిలక మధుసూదన్ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ కె.శశాంకని మంగళవారం సాయంత్రం గడ్డి అన్నారం వ్యవసాయ, పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంకని చైర్మన్ హెూదాలో పూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కి అబ్దుల్లాపూర్ మెట్ మండలం కొహెడ రెవెన్యూ పరిధిలో సర్వే 507/2,548/2 లో దాదాపు 178.09 ఎకరాల భూమిని 2016 సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించి%శీ%దని, మార్కెట్ కట్టడానికి దాదాపు 314 కోట్లు వివిధ మార్కెట్ల ద్వారా నిధులు వచ్చాయని, మొదటి ఫేజ్ పనులకు గాను డీపీఆర్ సిద్ధంగా ఉన్నదని, దానికి సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వద్దకి వచ్చిందని కలెక్టర్ కి వివరించడం జరిగింది. అయితే నూతన మార్కెట్ నిర్మాణం కోసం అభివృద్ధి కోసం తాము సంపూర్ణంగా సహకరిస్తామని కలెక్టర్ శశాంక తెలపడం జరిగింది. రైతులకు న్యాయం చేసే విధంగా మార్కెట్ పాలకవర్గం పనిచేయాలని అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన గడ్డి అన్నారం



వ్యవసాయ మార్కెట్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కలెక్టర్ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది.

# తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా అబ్బగోని అశోక్ గౌడ్

**అక్షర విజేత, మోర్తాడ్ :**
ప్రభుత్వాలు మారిన బీసీ ల స్థితిగతులు మారడంలేదని, నిరుద్యోగులు రోజురోజుకు పెరుగుతున్నందున దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరంను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య పెరగడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో, బీసీ నిరుద్యోగుల సమస్య క్రమంగా రోజురోజుకు పెరుగుతూ పోతుందని, అబ్బగోని అశోక్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకొచ్చి, బీసీల కడుపు కోతకు కారణమయ్యే విధంగా దిగా జారిందని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన జీవో నెంబర్ 29 ను, వెంటనే రద్దు చేయాలని అబ్బగోని అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ నిరుద్యోగులపైన కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబర్దార్, బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదని, బీసీలకు అన్యాయం చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, పట్టిన గతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా బీసీ ఓట్లతోనే గెలిచారని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం బీసీ కుల గణన జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 లో బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఇప్పటికైనా మేలుకోవాలని, పిలుపునిచ్చారు. బీసీల పైన జరుగుతున్నటువంటి అన్యాయాం పైన, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మౌనం వీడాలని దీనిని ఖండించాలని డిమాండ్ చేశారు. 5శాతం లేనటువంటి అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్, తీసుకొచ్చి 10శాతం రిజర్వేషన్లు కేటాయించడం సరైనది కాదని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు రావలసిన దామాస ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలోకులగన నసర్వే జరిపించి, ఈడబ్ల్యూఎస్ రద్దుచేసి, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎమ్మెల్సీ స్థానిక సంస్థలో కాంగ్రెస్ పార్టీ కీ బీసి లు బుద్ధి చెప్తారని, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బ గోని అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## దేవరకొండ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో

### బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారపు రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశంలో భారతీయ జనతా పార్టీని బలపరచడం కోసం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సమర్థించి. ఈ దేశంలో బలమైన రాజకీయ పార్టీగా పాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది భాగంగానే మంగళవారం దేవరకొండ పట్టణంలో షాప్ టు షాప్ తిరుగుతూ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరావు, చండీశ్వర్ ,బిజెపి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జల్దా భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చిత్రాల నాగేంద్ర, పట్టణ అధ్యక్షులు పగిళ్ల రామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలోని ఇద్దరు దళిత వ్యక్తులపై



**అక్షర విజేత కేటిదొడ్డి:**
జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల పరిధిలో ఉన్న చింతలకుంట గ్రామంలో ఎస్.ఐ అత్యుత్సాహం చూపించి ఘోరంగా కొట్టడం జరిగింది చింతలకుంట గ్రామంలోని ఇంటి దగ్గర దారి విషయమై బ్యాగారి నాగప్ప బ్యాగారి నరసింహులు ను ఏస్.ఐ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి తనరూంలో కి తీసుకెళ్ళి ఘోరంగా కొట్టడం జరిగింది దాదాపు గంటన్నర సేపు గోడ్డులను బాదినట్టు బాధడం జరిగింది బాధితులు ఎంత వేడుకున్నా వినకుండా అలాగే కొట్టి బూతులు మాట్లాడుతూ లంజాకొడుకలారా అని మీరు సంతకం పెట్టకపోతే కోడకలారా బట్టలు విప్పి కొడతా అని దారుణంగా దూషించడం జరిగింది బలవంతంగా సంతకం పెట్టించడం చాలా బాధాకరమని తమ గోడును మీడియా మిత్రులతో వాళ్ల గోడును విన్నవించుకున్నారు మేము ఎం తప్పా చేశాం అని ఇలా కొట్టారు అని బాధితులు వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు తక్షణమే ఈ విషయం పైన ఎస్సై శ్రీనివాస్ పై జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని బాధితులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదివాసీ కొమురం భీం జయంతి వేడుకలు




**అక్షర విజేత గట్టు**
గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు ఆధ్వర్యంలో కొమురం భీం.జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి కొమురం భీం జయంతిని పురస్కరించుకొని ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి రాజులకు వ్యతిరేకంగా పోరాడిన గోండు గిరిజన ఉద్యమ నాయకుడు ఇతడు అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా లోని సంకేపల్లిలో 1901లో జన్మించారు జల్ జంగల్ జమిన్ భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడు 1928నుంచి 1940వరకు రణభేరి మోగించిన కొమురం భీం నైజాం సర్కారు గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లాకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాగా పేరు పెట్టారు అని సందేశమిచ్చారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు మరియు అధ్యాపక బృందం రాజగోపాల్ భరత్ రంగస్వామి మహేష్ విష్ణు అంజి శ్రీజ సుప్రజ గోపాల్ రమేష్ మోహన్నర్సింహులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన కె ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ

**అక్షర విజేత... మక్తల్**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు భరోసా రుణమాఫీపై ద్యాస లేదని, సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేస్తే ఆ దేవుల్లే భయపడుతున్నాయని, ఇంత దివాలకోరు, దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదని, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలయ్యే వరకు రైతుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ తరపున నిరసనలు, ఆందోళనలు, పోరాటాలు చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని నేడుగోం మాజీ ఎంపీటీసీ కె ఎల్లారెడ్డి బిఆర్ఎస్ మాగనూరు మండల్ అధ్యక్షుడు అన్నారు. మంగళవారం ఆయన నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చి అబద్ధాలు చెబుతూ..ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందే తప్పా..ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు శూన్యం ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్న ఇప్పటిదాకా పాత పింఛన్ ఇస్తున్నారు అంటే వీరి పరిపాలన గురించి ప్రజలు అయోమయంలో ఉన్నారు మహాలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇప్పటిదాకా ఎక్కడ ఇచ్చారు ఇస్తానన్న హామీలను మర్చిపోయిందని



ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## విద్యార్థులు విద్యతో పాటు పోలీస్ ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలుసుకోవాలి

# జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఐపీఎస్

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ స్టాల్స్ సందర్శినకు వచ్చిన కళాశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ స్వయంగా ఇంటరాక్ట్ అయ్యారు విద్యార్థులు విద్యాతో పాటు పోలీస్ ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందిస్తున్నా సేవలను తెలుసుకొని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఐపీఎస్ విద్యార్థులకు సూచించారు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన షి.టీమ్ సైబర్ క్రైమ్ మాదక ద్రవ్యాల నివారణ యూనిట్ భరోసా ఆయుధ ప్రదర్శన డాగ్ స్క్వాడ్ బాంబు డిస్పోసల్ టీమ్ ట్రాపిక్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన భోధిని జూనియర్ కళాశాల శాంతినగర్ ప్రభుత్వ బాలుర జూనియర్





కళాశాల మానోపాడ్ విద్యార్థులతో సందర్శన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ అయి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు గతంలో సైబర్ నేరాలు మహిళల పై ఈవ్ టీజింగ్ జరిగేవి కాదని కాలానుగుణంగా నేర ప్రవృత్తి మారుతుందని ప్రజలు కూడా వాటి పై అవహగన పెంచుకొని జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రస్తుత సమాజంలో మహిళలు విద్యార్థినిలు ముందుకూ రావాల్సిన అవసరం ఉందని వారి కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ అందిస్తున్నా షి.టీమ్ భరోసా సఖి సెంటర్ సేవలను తెలుసుకొని అత్యవసర సమయాల్లో డయల్100 టీం.నం 8712670312 కు కాల్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసిన మూడు రోజుల పాటు విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మీ కుటుంబాలలో గ్రామాలలో డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని చట్ట వ్యతిరేకంగా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు సైబర్ నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930హెల్ప్ నెంబర్ కు 24గంటలలో సమచారం అ%శీ%దించాలని అన్నారు నేటి విద్యార్థులే రేపటి భావి తరాల పౌరులు కావున నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాలను తెలుసుకోవాలని అందుకు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని అలాగే ప్రభుత్వ యంత్రాంగం అధికారుల విధులు ఏమీ ఎస్పి కలెక్టరు మంత్రులు ముఖ్య మంత్రి అంటే ఏమిటి వాళ్ల అధికారాలు ఏమిటి అనే అంశాలు తెలుసుకోవాలని ఎస్పి విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.వెంకటేష్ శాంతినగర్ బోధిని కళాశాల విద్యార్థులు మానోపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు గజేందర్ రవితేజ సురేష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన సునీల్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్ పల్లి మండలంలో గల ఉప్పులూరు గ్రామంలో పోతు నాగరాజు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి కుటుంబం అతి నిరుపేద కుటుంబం కావడం వల్ల, జానకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పాస్తా రాజు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిది కూడా నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వైద్య చికిత్స నిమిత్తం తాత్కాలిక ఆర్థిక సాయం కింద ఒక్కొక్క కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున అందజేశారు. దీంతో మంగళవారం కమ్మర్ పల్లి మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన ఇరువురు బాధ్యత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తమకు తాత్కాలికంగా ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దేవరకొండలో కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బాలునాయక్ అర్హులైన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.52 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. దేవరకొండ 37, చందంపేట 36, కొండమల్లేపల్లి 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

## మృతి చెందిన వ్యక్తిని గుర్తుపట్టిన వారు పోలీసులకు సమాచారం అందించండి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్ గ్రామ సమీపంలో గల ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై రక్తపు గాయాలతో పడి ఉన్నాడని మోర్తాడ్ ఎస్సై నవీన్ తెలిపారు. రోడ్డుపై రక్తగాయలతో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రికి తరలించామని, చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే మోర్తాడ్ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## మెండోరా గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం మెండోర గ్రామంలో ఎస్.ఇ.ఆర్.పి ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భీంగల్ మండల ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఐకెపి ఎస్.ఇ.ఆర్.పి ఆధ్వర్యంలో మంగళవారం మెండోరా గ్రామంలో జిల్లాలోనే మొదటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లు,కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప తాలు లేకుండా తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవిందర్, సీసీలు, శ్రీనివాస్, నరేష్, రఘు, మహిళా సంఘ అధ్యక్షులు లక్ష్మి, విఓఏ లు శిరీష, గ్రామ నాయకులు గంగారెడ్డి, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరును సందర్శించిన ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఐ టి ఎస్ ఎస్ ట్రైనీ అధికారులు.



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం లోని ఉప్పేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ట్రైని కలెక్టర్స్ మనోజ్ కుమార్ యాదవ్ ఉత్తర ప్రదేశ్ అయోధ్య, రిషబ్ జైన్ ఐఎఫ్ఎస్ సిమ్రాన భరద్వాజ్ ఐపీఎస్ ఢిల్లీ ఆదర్శ్ ఐటిఎస్ కేరళ దివ్య ఐడి ఏ ఏ ఐ జడ్చర్ల పాఠశాలకు విచ్చేసి, పాఠశాల విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది .ముందుగా స్కూల్ ప్రొఫైల్ పరిశీలించిబీవిద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు,పాఠశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఫర్నిచర్ ,సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ,లైబ్రరీ, డైనింగ్ రూమ్, టాయిలెట్స్, గ్రౌండ్ సరౌండింగ్స్, మొదలగునవి పరిశీలించి..విద్యార్థులు అందరితో వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారిని మోటివేట్ చేస్తూ బీఉన్నత విద్యా ప్రమాణాలు ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (ఎఫ్.ఎ.సీ) డిగౌరీశంకర్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ ఎస్ ప్రతాప రాజేందర్,రామకృష్ణ,యువరాజు, జయరాజు ,సంపత్ కుమార్ లు మరియు పాఠశాల కాంప్లెక్స్ సిఆర్పి అజంపష లు పాల్గొన్నారు మిగతా ఉపాధ్యాయులు పరీక్షల ఇరిగేషన్ కు వెళ్లియున్నారు.ది

## అంగన్వాడీ భవనాల మరమ్మత్తులకు నిధులు మంజూరు

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలములోని పురాణిపేట్, దేవన్ పల్లి గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల భవనల మైనర్ మరమ్మతుల అభివృద్ధి పనుల కొరకు, ఒక్కొక్క అంగన్వాడి కేంద్ర భవనానికి మరమ్మత్తుల పనుల నిమిత్తం మండల పరిషత్ సాధారణ నిధుల నుండి 50వేల చొప్పున మంజూరు చేస్తూ ఉత్తర్వులు అందజేయడం జరిగిందని భీంగల్ మండల ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుధారాణి, ఏసిడిపిఓ లు జ్ఞానేశ్వరి, స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, శారద, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్, తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి మాజీ ఎమ్మెల్యే

**అక్షర విజేత,నారాయణఖేడ్:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో వరి పంట 25% కోసి కల్లాల దగ్గరికి వచ్చి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్న ఈ ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని శంకరంపేట్ ) మండల కేంద్రంలోని కమలాపూర్ గ్రామంలో మంత్రి మరియు ఎమ్మెల్యే ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు ఒక క్వింటాలు కూడా కొనుగోలు చేయకపోవడంతో ఈ కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తారా లేదా వీటిని కూడా బోగస్ లాగానే చేస్తారని ప్రభుత్వాన్ని నిడదీసిన మాజీ ఎమ్మెల్యే.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి పంటకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని దీని అడిగితే ఈ కాంగ్రెస్ నాయకులు బోనస్ ని కాస్త బోగజ్గా చూపిస్తున్నారని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. మేము ప్రభుత్వంలోకి రాగానే ప్రతి పంట ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిన ఈ కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు నియోజకవర్గంలో కందులు గాని సోయలు గాని పెసల్లు గాని కొనుగోలు చేస్తామని చెప్పి కేంద్రాన్ని ప్రారంభించి ఒక గింజ కూడా కొనుగోలు చేయకుండా అన్ని బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేశారని, ఇప్పటికైనా అన్ని రకాల వరికి 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వానికి హెచ్చరించారు.మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేము వరి పంట కళ్ళల్లోకి చేరకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సకాలంలో గని బ్యాగ్స్ ని ఏర్పాటు చేయించి పండిన ప్రతి గింజను కొనుగోలు చేసి వాటిని తరలించేందుకు లారీలను ఏర్పాటు చేసి



వారికి సకాలంలో డబ్బులను జమ చేశామని, అలాగే రైతులకు సకాలంలో రైతుబంధు రెండు సీజన్లు చెల్లించామని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యాసంగి సీజన్ కానీ వర్షాకాలం సీజన్ లోకూడా రైతులకు రైతుబంధు ఇయ్యకుండా రైతులను చాలా ఇబ్బందులు పెడుతుందని ఈసారి అయినా రైతుబంధు డబ్బులు వేసి పండించిన ప్రతి గింజకి బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని కూడా పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి అధికారులకు మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే తో పాటు తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## చిలుకూరులో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం.

**అక్షరవిజేత కోదాడ.**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం చిలుకూరు బస్టాండ్ సమీపంలో వెలసి ఉన్న పురాతన శ్రీ అభయ వీరాంజనేయ స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత కల దేవాలయం. పురాతన దేవాలయాన్ని పునః ప్రతిష్టించి రెండవ సంవత్సరం నడుస్తున్నది. చుట్టుపక్కల గ్రామాల భక్తుల యొక్క కోరిన కోరికలు తీరుస్తూ మననలు పొందిన శ్రీ అభయ వీరాంజనేయ స్వామి పేరుపొందిన దేవాలయం. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములు మాల ధారణ ధరించి శ్రీ అభయ వీరాంజనేయ స్వామి సన్నిధిలో అయ్యప్ప స్వామి పీఠం పెట్టుకుని స్వామి వారిని నిత్య పూజా కార్యక్రమాలతో పూజిస్తుంటారు. స్వామివారి సన్నిధిలో అయ్యప్ప స్వాములకు, మాల ధరించిన ప్రతి ఒక్క స్వామికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈరోజు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు కట్టెకోల వీరబాబు దంపతులు. శ్రీ అభయ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ పూజలు,శాంతి పూజలు, నామకరణాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, హెూమాలు, వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు



మాదాసు కొండలు స్వామి, మూర్తల వెంకటరెడ్డి స్వామి,బత్తిని సోమయ్య స్వామి(సాంబ ), గుండు వీరబాబు స్వామి, ముక్కా లక్ష్మీనారాయణ స్వామి, రంజిత్ స్వామి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

**అక్షరవిజేత**నారాయణఖేడ్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నిజాంపేట్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారి జన్మదిన వేడుకలని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుదర్శన్, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, నాయకులు శంకర్ నాయక్, సాయి యాదవ్, సర్దార్ నాయక్ దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



## అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**అక్షరవిజేత కోదాడ.**
కోదాడ పట్టణానికి చెందిన అంకతి అశోక్ లావణ్య కుమార్తె అంకతి లేక్షణ జన్మదిన వేడుకలు శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలుజరిగాయి.4వ జన్మదిన వేడుకలు సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి అనాథ పిల్లలను తినిపించారు.అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధశ్రమంలో ఇటువంటి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.అనాథలకు అన్నదానం చేయడం ప్రతి ఒక్కరి భాద్యతగా తీసుకోవాలన్నారు.ప్రతి వ్యక్తి మానవతా విలువలు పెంచేలా సేవా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో... అంకతి సంపత్ కుమార్, నవ్య, అంకతివెంకన్న కనకమ్మ, శ్రీరామ్ నాగేశ్వరరావు మంగమ్మ, పాల్గొన్నారు.



## 30 వ డివిజన్ లో దర్గా రోడ్డు పక్కన ఉన్న పార్కు ఇనప జాలిని తొలగించాలి

## -సిపిఎం రాష్ట నాయకులు ఎర్ర శ్రీకాంత్.

**అక్షర విజేత ఖమ్మం :**-30 వ డివిజన్ లో దర్గా రోడ్డు పంపింగ్ వెల్ రోడ్ మంచి కంటి రామ కిషన్ రావు పార్కు నుండి సుందరయ్య నగర్ బోర్డు సుందరయ్య పార్కు వరకు గో ల్లపాడు ఛానల్ కాలువ రక్షణ కొరకు వేసిన ఇనప కంచే / ఇనప జాలిని తొలగించాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ అన్నారు. ఈరోజు సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ నగర మేయర్ పూ నుకొల్లు నీరజ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ 30 వ డివిజన్లో పంపింగ్ వెల్ రోడ్డు మంచి కంటి రామ్ కిషన్ రావు పార్క్ నుండి దర్గా రోడ్డు సిసి రోడ్లు వేయుటకు పనులు ప్రారంభించి నారు. సీసీ రోడ్ వే సే కాంట్రాక్టర్ సింహారెడ్డి అనే కాంట్రాక్టర్ దర్గా రోడ్డును మంచి కంటి రామ్ కిషన్ రావు పార్కుకి పార్కుకి ఆనుకొని ఇనపజాలీ ని పెట్టడం జరిగింది. గొల్లపాడు కెనాల్ కాలువ స్లాబ్ వేసినారు. ఈ స్లాబ్ కి బయట వైపున పార్కుకి రక్షణగా జాలిని వేయడం జరిగింది. సీసీ రోడ్డు ని ఇరుకుగా వేస్తున్నారు జాలికి ఇవతల వైపు సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. అలా రోడ్డు వేయడం వలన రోడ్డు వెడల్పు తగ్గుతుంది మరియు వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఎదురుగా ఒక వాహనం వస్తే ఇంకొక వాహనం పోలేని పరిస్థితి ఉంది. ఇంత ఖమ్మం లో అవకాశం ఉన్నచోట కూడా పెద్ద రోడ్డు వేయడానికి అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలా వేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతారు. అంతేకాకుండా సిసి రోడ్డుని దర్గా నుంచి సుందరయ్య పార్క్ వరకు చివరి వరకు వేయాలని కూడా మేయర్ కి చెప్పడం జరిగింది. సీసీ రోడ్డుని వెడల్పుగా వేసి ప్రజలకు సౌకర్యం ఉండేటట్లు రోడ్లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు సారంగి పాపారావు, సిపిఎం శాఖ సభ్యులు పెద్దోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ మాజీ ఏసీపీ సస్పెన్షన్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీగా గతంలో విధులు నిర్వర్తించిన విష్ణుమూర్తి పై సస్పెన్షన్ వేటుపడింది. ఈ మేరకు డీజీపీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి, అక్రమ వసూళ్ల నేపథ్యంలో విష్ణుమూర్తిని ఇటీవల బదిలీపై వెళ్లిన సీపీ కల్మేశ్వర్ ఈనెల 11న డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. విచారణ అనంతరం ఏసీపీపై వేటుపడింది. డిచ్ పల్లి ఏడో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ గా పని చేసిన విష్ణుమూర్తి ఏడాది క్రితం డిప్యూటేషన్ పై టాస్క్ ఫోర్స్ కు వచ్చారు. టాస్క్ ఫోర్స్ పై ఆరోపణల నేపథ్యంలో మాజీ సీపీ కల్మేశ్వర్ ఆ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. రాములు, సుధాకర్ అనే ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడంతోపాటు ఏడుగురిని బదిలీ చేశారు.

## సి.ఎస్.సి ఆధార్ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
నగరంలోని ఆదర్శ నగర్ లో సి.ఎస్.సి ఆధార్ సేవ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్.కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కామన్ సర్వీసు సెంటర్ (సీ.ఎస్.సీ గౌట్ ఆఫ్ ఇండియా) ద్వారా నెలకొల్పబడిన సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలనందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిటికి ఆధార్ ముఖ్యమని ప్రజలు సైతం ఈ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరందు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్లు నాగార్జున (నార్త్), బాలరాజు (సౌత్ ), ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్, సీ.ఎస్.సీ జిల్లా మేనేజర్ గౌతమ్ మ్యాకల పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక రైతుల పంటను కొనుగోలు చేయాలి

## ఎన్నారై గుర్రపు మచ్చేందర్



**అక్షర విజేత, నారాయణఖేడ్:**
అకాల వర్షం కారణం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఎన్నారై గుర్రపు మాచర్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు రైతు డిక్లరేషన్ లా పేరుతో కాలయాపన చెయ్యకుండా రైతుల స్థితిగతులను మెరుగుపరచలనిజీఎంర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ తెలిపారు.క్రిష్ణపూర్, నాగధర్ చౌరస్తా వెళ్ళు దారిలో క్రిష్ణపూర్, అలీఖాన్ పల్లి గ్రామాల రైతులు రోడ్డు పై ఎండబెట్టిన వరి ధాన్యం నిన్న మొన్న కురికిన ఆకాల వర్షానికి తడిసి మొలకలు వచ్చే స్థితికి చేరిన ధాన్యాన్ని తమ సంస్థ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,రైతు సోదరులలో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అనే నానుడికి న్యాయం చేయలాని,ఆకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిన లేక మొలకలు వచ్చిన గత ప్రభుత్వం మద్దత్తు ధర తో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బాసటగా నిలవాలన్నారు. ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులను ఊరిస్తూ నాడు అమలు చేసిన రైతు బంధు,రైతు భీమా అందించకుండా రైతులను దగా చేస్తుందన్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకత్వం ఆధికారులను ఆదేశించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు ఏ విధంగా ఉన్న కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక క్రిష్ణపూర్ ఎంపీటీసీ ఉప్పరి గుండమ్మ అంజయ్య సాగర్,నాగధర్ ఎంపీటీసీ గోపి,స్థానిక సర్పంచ్ కృష్ణ రెడ్డి,అలీఖాన్ పల్లి సర్పంచ్ రవి,ఉప సర్పంచ్ బాబు నాయక్, మార్డి పార్టీ అధ్యక్షులు చెన్న రెడ్డి, నాయకులు ఆకుల రాములు,గడ్డి ప్రకాష్,బైండ్ల ఇమ్మయ్య,రామా గౌడ్,కొత్తకుంట తాండా నాయకులు రవి,స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయలేని దుస్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

# -అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**
గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి వంద రోజులు గడుస్తున్నా, ఇప్పటికే ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని ప్రచారం చేసి 10 ఏళ్ళు యావత్ తెలంగాణ ప్రజలని మోసం చేసి, ఒక్క ఇల్లు కూడ పేదోనికి ఇవ్వని ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. అలాంటి పాలన వద్దని తెలంగాణ ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీ హామీలైన ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, వందల హామీలను చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే 100రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు 10నెలలు గడుస్తున్న, ఇచ్చిన గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. పోయినోడు డబుల్ బెడ్ రూమ్ అని మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అంటు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. నిజామాబాదు అర్బన్ లో కట్టిన ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినాయని, ఇందిరమ్మ ఇండ్లు దేవుడు ఎరుగు, కనీసం కట్టిన ఇళ్ళైన బాగు చేసి అర్హులైన వారికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షాన అర్హులైన వారందరితో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం అని హెచ్చరించారు.మంత్రి పొంగులేటి మాటలు పాల మీద పొంగులాగే ఉన్నాయని ఏద్దేవా చేసారు. కొద్ది రోజుల కింద నిజామాబాద్ వచ్చి దసరా లోపు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొనడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు నెల ఆఖారికి 3500 నుండి 4 వేలు ఇస్తామంటున్నారని, వచ్చే నెల డిసెంబర్ 9 సోనియామ్మ జన్మదిననికి అంటారేమో అని ఆయన ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ నాయకులు సోనియామ్మ జన్మదినం, జన్మదినం అని తెలంగాణకు పెద్ద బలి దినంగా మార్చేల ఉన్నారని అన్నారు. రేవంత్ ఆనాడే చెప్పిండు, సోనియామ్మ తెలంగాణ బలి దేవత అని ఆయన అన్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ గుర్తు చేశారు. తెలంగాణాలో రైతన్నలు తలలు పట్టుకునే పరిస్థితి ఉందని, రైతన్నలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ, 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అని, రైతు భరోసా గ్యారంటీ కింద రైతులకు, రైతు కూలీలకు 15వేలు, 12వేలు అని పంట బోనస్ అని బోగస్ మాటలు చెప్పి, ఇప్పటికి వాటి ఊసే లేదని అన్నారు. వాన కాలం పంట వేసిన రైతన్నలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, మంత్రులు మాట్లాడితే గత ప్రభుత్వం అప్పుల కుప్ప చేసింది, చిప్ప



చేతికి ఇచ్చింది అంటున్నారని, మరి ఈ విషయం ఎన్నికల్లో హామీలు ఇచ్చేముందు సోయి లేదా అమలు కానీ హామీలు ఇచ్చి యావత్ తెలంగాణ ప్రజలను ఎందుకు మోసం చేసారని ఆయన ప్రశ్నించారు. అబద్దపు డోకా మాటలు చెప్పడంలో కెసిఆర్, కాంగ్రెస్ నాయకులు దొందు దొందే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ కు నిజామాబాదు కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ, జిల్లా అభివృద్ధిపై లేదని ఏద్దేవా చేసారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ మరమత్తుకు వెంటనే నిధులు కేటాయించాలి, అర్హులైన వారి జాబితా ప్రజాక్షేత్రంలో ఎంపిక చేసి వారికీ ఇళ్లను ఇవ్వాలన్నారు. ఈ నెల ఆఖరులో మీరు ఇస్తానంటున్నా 4వేల ఇందిరమ్మ ఇళ్లకు నిధులు వెంటనే విడుదల చేయాలని, అభ్యర్థుల ఎంపిక కమిటీలో కాంగ్రెస్ నాయకులను పెట్టుకొని కార్యకర్తలకు ఇస్తామంటే మేము నిజమైన అర్హులైన పేదలకు ఇల్లు అందించాలని డిమాండ్ చేసారు. ఇకపోతే రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఎకరానికి 15వేలు, రైతులకు, రైతు కూలీలకు 15వేలు, 12వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతు రుణమాఫీ కూడా తూతూ మంత్రాంగా చేసి గొప్పలు కొడుతున్నారని ఇంకా రుణమాఫీ కానీ రైతన్నలు ఎదురు చూస్తున్నారని, మీరు చేస్తానన్నా 2లక్షల రుణమాఫీ హామీ నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం మాదిరి మాయ మాటలు, కళ్ళబోల్లి కబుర్లు చెప్పి కాలం గడుపుతాం అంటే సాహించేది లేదని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, కేసిఆర్ కి పట్టిన గతే నీకు పడుతుందని హెచ్చరించారు.

## మోర్తాడ్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్, సొసైటీ డైరెక్టర్‌లు

**అక్షర విజేత, మోర్తాడు :**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు మంగళవారం మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ దడివే నవీన్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, సొసైటీ డైరెక్టర్లు పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ సొసైటీ చైర్మన్, సొసైటీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ.గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్ కు 2,320 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. బి.గ్రేడ్ వరి ధాన్యానికి 2,300 ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రంచి మోసపోవద్దని వారురైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఏలాల భూమారెడ్డి, న్యాకపు సాయన్న, బైతబాల మల్లేష్, ముత్యాల లక్ష్మణ్, కుంట



అశోక్, గొర్రె సత్తెమ్మ గంగాధర్, మోర్తాడ్ మండల వ్యవసా అధికారి ఏఓ హరీష్, సొసైటీ కార్యదర్శి కాశిరాం, ఏఈఓ లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ప్రణీథి ఫౌండేషన్ సభ్యుడు ఉమేష్

**అక్షర విజేత:చిగురుమామిడి:**
ఒకరు మరొకరికి ఇవ్వగలిగే అమూల్యమైన బహుమతుల్లో ఒకటి రక్తం చేయడం. అలాంటిది ఎవరికైనా అత్యవసరమై ఆపద అనగానే మంచి మనసు తో ముందుకొచ్చి రక్తదానం చేయడం కూడా ముఖ్యం.అలాంటి అత్యవసర సమయాలలో రక్త దానం చేయడానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి కు చెందిన ప్రణీథి ఫౌండేషన్ సభ్యులు ముందుంటారు.సామాజిక సేవతోనే మనం జీవిస్తున్న ఈ సమాజానికి మనవంతు కొంత సహాయం అందించగలం అని ప్రణథి ఫౌండేషన్ ను స్థాపించి గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.మంగళవారం కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో ఓ పేషెంట్ కి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం ఉందని వైద్యులు తెలపగా ప్రణథి ఫౌండేషన్ సభ్యుడు బోయిని ఉమేష్ తన జన్మదినం అయినప్పటికీ స్పందించి రక్తదానం చేశాడు.ఇలా రక్తం దానం చేయడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశాడు.ఇప్పటివరకు ఉమేష్ ఆరు సార్లు పలు



సందర్భాల్లో రక్తదానం చేశానని తెలిపాడు.ఈ సందర్భంగా ప్రణథి ఫౌండేషన్ సభ్యులు పిల్లి తిరుపతి,కుంభం నవీన్,బోయిని సంపత్,వంశీకృష్ణ ఉమేష్ ను అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్ ను ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు త్వరలో జరగబోయే కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట, వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్లు ను , ఆహ్వానం పత్రిక ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ముందుగా ఈవో ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూలమాల తో ఘనంగా సత్కరించారు.కళ్యాణ మహోత్సవం.రథోత్సవం మహోత్సవం స్వామివారి పల్లకి సేవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు ,నాయకులు, ఆనంద్ గౌడు సతీష్, నవీన్ రెడ్డి చంద్రశేఖర్, రాముడు, నర్సింహులు, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శిశుగృహను సందర్శించిన కలెక్టర్





**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు, కాగా శిశు గృహలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు, సరెండర్ చేసిన పిల్లలకు, రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాలమేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు, ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుచున్నారని ఒకరికి దత్తత ప్రక్రియకు ఎంపిక కాబడగా మరో ఇద్దరు టై%శీ% లైన్ లో ఉన్నారని, మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియచేసారు. ప్రస్తుతం ఒకే శిశు గృహలో రెండు యూనిట్లు కొనసాగుచున్నవని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియచేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్ గా ఒక యూనిట్,మహబూబాబాద్ ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్ గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్ గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.
అలాగే వెకెన్సీలో ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియచేసి నియామక ఏర్పాట్లకోసం చర్యలు తీసుకోవాలని మరియు జిల్లాల్లో లోని జి ఎం హెచ్ మదర్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె లలితా దేవి,జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యులు డాక్టర్ పరికీ సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఇన్స్టిట్యూషనల్ ప్రొటెక్షన్ అధికారి ఎం మౌనిక, శిశు గృహ మేనేజర్ దూడం నగేష్, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు అధికారులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సీలింగ్ భూదానము భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ సినియర్



**అక్షర విజేత అలంపూర్**
అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు జయరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ విది విధానాల గురించి చర్చించి ముందుకి వెళ్ళే విదంగా అలోచించి అందరి అభిప్రాయాలు తిసుకోని చర్చించడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు జయరాజ్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ సీలింగ్ భూదాన్ అసైన్డ్ భూమిలు పరిరక్షణ మన బాధ్యత గా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని అదే విదంగా నిజమైన అర్హులకు భూమిని అందించాలి అలంపూర్ నియోజకవర్గంలో చాలా వరకు భూములను బిద ప్రజలకు న్యాయం జరగడం లేదు అన్యాయం జరిగిన చోట న్యాయం జరగలి అంటే మన కమీటి ముందు ఉంటుంది అందువల్లే ఈ కమిటీ ని ఎర్పాటు చేయడం జరిగింది అలంపూర్ చౌరస్తా నందు గత ప్రభుత్వం అండతో నమాస్తే తెలంగాణ విలేకరి మహేశ్వర్ రెడ్డి నిజాలను వెలికితీసి దేశానికి చూపించే పత్రిక విలేకరి అక్రమంగా దోంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ఇలాంటి వారు అలంపూర్ చౌరస్తా నందు చాలా మంది అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ బడా నాయకులు చాలా చోట్ల ప్రభుత్వ భూములను కబ్జా ఉన్నారు ఇలాంటి వారి తగిన బుద్ధి చెప్పి అ భూమిని ప్రభుత్వం దృష్టి అధికారుల దృష్టికి తిసుకోని నిజమైన అర్హులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోరకు పోరాడాలి ఈ కార్యక్రమంలో కాశపోగు రాజు వడ్డేపల్లి మాజి జడ్పిటిసి లింగనవాయి నాగరాజు యాదవ్ కెవిపిఎస్ విజయ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీకాంత్ కొరివిపాడు మధు కోవెలదిన్నే శేఖర్ పెద్దదిన్నే ప్రసంగీ తనగల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ ను కలసి వినతి పత్ర ని అందించిన సంచార ముస్లింలు

# సర్వే చేసి మాకు సమాన అవకాశాలు కల్పించండి.



**అక్షర విజేత ఖమ్మం:-**
రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బీసీ కమిషన్ ముందు హాజరైన తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనకబాటు లో జీవిస్తున్నారని కావున ముస్లింలకు ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే జరిపి ప్రత్యేకంగా గుర్తించాలని కోరారు . తెలంగాణలో ముస్లిమ్ జనాభాలో సుమారు గా సగం ఉన్న మేము ప్రస్తుతం వివిధ వృత్తుల పరంగా గుర్తించబడుతున్నము . బీసీ – ఈ కేటగిరీలో 14 తెగలు ఉన్నాయి . తెలంగాణలో సంచార ముస్లిమ్‌లు సామాజిక మరియు ఆర్థిక ప్రమాణాలలో ఎస్సీలు మరియు ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారు . సమగ్ర సర్వే వారి ప్రస్తుత పరిస్థితి మరియు అవసరాలను ఖచ్చితంగా అంచనా వెయ్యాలని అన్నారు . ఇతర సముదాయాలతో పోలిస్తే సంచార ముస్లిమ్‌లలో విద్యా సాధనలో ముఖ్యమైన వ్యత్యాసం ఉంది . సర్వే లో వారి విద్యా స్థితిని మెరుగు పరిచేందుకు ప్రత్యేకముగా గుర్తించడంలో సహాయపడుతుందని అన్నారు . సంచార ముస్లిమ్‌లు లబ్ధికరమైన ఉద్యోగం పొందడంలో కష్టాలను ఎదుర్కొంటున్నారు . సర్వే డేటా లక్ష్యబద్ధమైన ఉద్యోగ సృష్టి మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో విలువైనది . రాజకీయ నిగమనం జనాభాలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్నా , సంచార ముస్లిమ్‌లు రాజకీయ రంగాలలో తరచుగా అణగారినట్టు గా ఉంటారు . కాబట్టీ సర్వే ఈ సమస్య యొక్క విస్తృతతను వెల్లడించడంలో మరియు దీనిని పరిష్కరించేందుకు విధానాలను రూపొందించడంలో సహాయపడుతుంది . లక్ష్యమైన ప్రణాళిక అవసరంమా వెనుకబడిన స్థితిని దృష్టిలో పెట్టుకుంటే , సంచార ముస్లిమ్‌లకు ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి పెట్టేందుకు మరియు లక్ష్యబద్ధమైన ప్రణాళిక కోసం అవసరంసమగ్ర సర్వే ప్రత్యేక సంక్షేమ పథకాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన డేటాను అందిస్తుంది . ఈ సర్వేలో సంచార ముస్లిమ్‌ల సర్వే ప్రభుత్వానికున్న వెనుకబడిన సమూహాలను అభివృద్ధి లో లక్ష్య సాధనకు పూర్తిగా సహాయ పడుతుందని మేము భావిస్తున్నామన్నారు . కాబట్టీ మా ప్రతిపాదనలు అనుకూలంగా పరిశీలించాలనీ , మా అభివృద్ధి కై సరైన నివేదిక అందించాలని కోరుతూబీసీ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు . వచ్చే సమగ్ర కుటుంబ సర్వేలో సంచార



ముస్లిమ్‌లను ప్రత్యేకంగా గుర్తించాలని కోరారు . ఈ సర్వే మా సమాజం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను గుర్తించడం లో మరియు మా సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగపడుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సంఘ స్థాపకులు , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ ,
రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమిల్ , యూత్ ప్రెసిడెంట్ ఎండి ఫరూక్ , దూదేకుల సంఘం అధ్యక్షుడు సత్తార్ సాహెబ్ , అడ్వకేట్ ఇస్మాయిల్ , ఖమ్మం జిల్లా సభ్యులు అక్బర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

# - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ పి. ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డి.ఆర్.ఎస్.సి) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. వరంగల్ ఎన్ఐటీ తో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్,సత్యనారాయణ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్రీడల కోసం ప్రతి ఒక్కరు కొంత సమయం కేటాయించాలి

## -పోలీసు శిక్షణ కేంద్రంలో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన ఇంచార్జీ సీపీ సింధూశర్మ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
క్రీడల కోసం ప్రతి ఒక్కరు కొంత సమయం కేటాయించాలని, ఇక్కడ శిక్షణ పొందుతున్న సిబ్బందిలో ఎంతో మంది మంచి క్రీడాకారులు ఉన్నారని వారు ఇంకా మంచి నైపుణ్యతగావించి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేయాలని ఇంచార్జీ సీపీ సింధూశర్మ అన్నారు. నిజామాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎడపల్లి లోని జాన్కంపేట్ గ్రామ శివారులోని పోలీస్ శిక్షణ కేంద్రంలో స్టయిపాండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్ కు 9నెలల శిక్షణ కాలంలో భాగంగా మంగళవారం స్పోర్ట్స్ మీట్ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సిహెచ్ సింధుశర్మ హజరయ్యారు. ముందుగా ఇంచార్జీ పోలీస్ కమీషనర్ పరేడ్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పతాకావిష్కరణ చేసి జ్యోతి ప్రజ్వాలన చేసి శాంతి పావురాలను ఎగురవేసి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పోలీస్ విభాగంలో విధి నిర్వాహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని మనం అందరం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుందని, మనకు ఎన్నో రకాల సమస్యలు ఎదురవుతాయని వాటి నుండి మన శ్యాంతి పొందాలంటే క్రీడలు ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఈ సిటిసి యందు సైబరాబాద్ నుండి వచ్చిన 250 మంది ట్రెయినింగ్ తీసుకుంటున్నారని అందరి దృష్టి సైబరాబాద్ మీద ఉంటుందని కావున ఈ శిక్షణ కాలంలో మంచి క్రమశిక్షణతో కూడిన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. మీకు ఎలాంటి క్రీడల యందు శ్రద్ధ ఉంటే వాటిలో ముందంజలో ఉండడానికి కృషి చేయాలని, ప్రతీ ఒక్కరికి ఆరోగ్యమే మహబాగ్యం కోసం కృషి చేయాలని ప్రతీ ఒక్కరికి వారి వారి జీవన శైలీలో ఎన్నోరకాల మార్పులు వచ్చాయని, వారి ఆహరపు అలవాట్లలో కూడా ఎన్నోరకాల మార్పులు వచ్చాయని, పోలీస్ వృత్తి అనేది ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించాల్సి వస్తుందని, ఈ టీమ్ వర్క్ అనేది ముఖ్యంగా ఈ క్రీడల వలన వస్తుందని అన్నారు. అనంతరం సిటిసి ప్రిన్సిపాల్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు గెలుపుకోసం పోరాడుతునే ఉండాలని, ఈ క్రీడల వలన క్రమశిక్షణ, ఒక పనిలో అంకితాభావంతో ఉండాలని, సక్సెస్ కోసం కృషి మొదలగునవి నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం నుండి వచ్చిన క్రీడాకారులకు మన నిజామాబాద్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అని ?క్రీడాకారులు ఈ క్యాంప్ చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో అదనపు డిసిపి (ఎల్ అండ్ ఓ) జి. బస్వారెడ్డి, సిటిసి ఎసిపి (వైస్ ప్రిన్సిపాల్) మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఎసిపిఎస్ శ్రీనివాస్ రావ్, ఎ.ఆర్ ఎసిపి నాగయ్య, బోధన్ ఎసిపి శ్రీనివాస్, సిఐ శివరాం, ఆర్ఐ శ్రీపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## నగరంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పర్యటన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంగళవారం నిజామాబాద్ నగరంలో విస్తృతంగా పర్యటించారు. నీలకంఠేశ్వరాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాతృమూర్తిని పరామర్శించారు. ఆమె ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేసుకున్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని సందర్శించారు. ఖాళీ ప్రదేశంలో త్వరలోనే క్రీడాకారులకు ఉపయోగపడేలా స్టేడియాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అక్కడే ఉన్న జర్నలిస్టులతో కాసేపు ముచ్చటించిన మహేశ్ గౌడ్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వినోబా నవోదయ కాలనీ లో నివసించే పేదలకు గృహ వసతి కల్పించే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం .

**- మాది న్యాయబద్ధమైన పోరాటం**

**-ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జితిన్ కుమార్.**



**అక్షర విజేత ఖమ్మం :**
వినోబా నవోదయ కాలనీ పేదప్రజల నివాసాలపై పోలీసులు అధికారులు పాశవిక దౌర్జన్యాలకు , బలవంతంగా ఇండ్లలో సోదాలు చేయడంలాంటి చర్యలు , బెదిరించి కేసులు నమోదు చేయడం పోలీసులు చేస్తున్న ఈ పాశవిక దమనకాండలో పేద కుటుంబాల ఆత్మగౌరవాన్ని, అనైతికంగా అనుసరించిన విధానం పోలీసుల ప్రవర్తనకు అద్దం పడుతుందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ నేతలు ఆరోపించారు . వెలుగుమట్లలో సుమారు 62 ఎకరాల 7గుంటల భూదానభూమి వుంది . ఈ భూములపై గత 11 సంవత్సరాలుగా పేదలు హక్కులు సంపాదించుకుని ఇండ్లు నిర్మించుకోని వాటికి ఇంటి నెంబర్లు మరియు కరెంట్ మీటర్లు ఇవ్వాలని , ఇచ్చిన ఇంటి నెంబర్లను నిలుపుదల కొనసాగిస్తూ ఇంకా ఇతర సదుపాయాల కొరకు పజలు పోరాటం చేస్తున్నారు అని అన్నారు . ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చుకున్నా , ధర్నాలు చేసినా చివరకు హైకోర్టు వారి నుండి మంచినీరు , కరెంట్ ఇవ్వమని ఉన్న ఉత్తర్వులను అమలు చేయాల్సింది పక్కనపెట్టి , పేదప్రజలకు న్యాయమైన ఈ సమస్యను పరిష్కరించటంలో కలెక్టర్ , స్థానిక రెవెన్యూ , కరెంట్ , మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలమైనారు . పేద ప్రజలకు అరు గ్యారంటీలు అమలు చేసి ఇస్తామని అనునిత్యం ప్రచారం చేసుకుంటుంది . వినోబా నవోదయ కాలనీ ప్రజలకు వచ్చిన హై కోర్టు ఉత్తర్వులను అమలు చేయని ప్రభుత్వం అధికారులు చివరికి ప్రజలే స్వయంగా హక్కులు సంపాదించుకుని ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటుండగా ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి సెషన్ కోర్టులో “ఎక్సార్టీ డిక్రీ”నీ చూపిస్తూ నిరాధారమైన పిర్యాదును ఆధారం చేసుకొని నిర్దాక్షిణ్యంగా ఇళ్లను జేసిబిలతో ధ్వంసం చేయడం , ప్రజలపై కేసులు పెట్టి , ఇలాంటి క్రూరమైన దౌర్జన్యాలు చేసి పేదలను అక్రమంగా అరెస్టులు చేయడంలాంటి పాశవిక విధానాలకు పోలీసు వ్యవస్థ పాల్పడుతుందని , ఇదంతా అధికారపార్టీ అనుచరుల కనుసన్నలలో జరగుతుందని , పాలకపార్టీ అనుచరులకు ఈ భూముల విషయంలో ప్రయోజనం కల్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం , అధికారులు బరితెగించి పోలీసులతో కలిసి పేదలపై ఈ దౌర్జన్యకాండకు పాల్పడటం హేయమైన చర్యలని దీనిని ఒపీడీర్ ఉమ్మడి రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా దండ లింగయ్య విహరించగా ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జితిన్ కుమార్ , జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పడిగి యర్రయ్య , ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.విజయేందర్ రావు , ఎఫ్ఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి , విజయ సారధి అడ్వకేట్ (హైదరాబాద్) , ఆంధ్ర ప్రదేశ్ జిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. వెంకటేశ్వరరావు , ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ తెలంగాణ సభ్యులు సుంకర రమేష్ బాబు , ఓపిడిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల లక్ష్మణ చారి , ఖమ్మం అడ్వకేట్ వెంకటలక్ష్మి , టిఆర్టిఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కిరణ్ జ్యోతి , ఓపిడిర్ నిజా నిద్దరణ కమిటీ సభ్యులు పద్మ , జిపిఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు ఎం.వీరస్వామి , ఉమ్మడి నల్లగొండ జిల్లా బాధ్యులు వై.సురేందర్ తదితరులు పాల్గొన్నారు .



## మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నానికి కారణమైన నిందితులపై చర్యలు తీసుకోవాలి

**- ఘటనపై ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ సరితలు స్పందించాలి**

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు**



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**
గద్వాల: మల్దకల్ మల్దకల్ మండలం పరిధిలోని బీజ్వరం గ్రామానికి చెందిన మైనర్ బాలికను పనిలో పెట్టుకొని ఆత్మహత్యాయత్నానికి కారకులైన నిందితులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి గత 11 రోజులుగా కర్నూలు పట్టణంలోని వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ లో ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్ బాలికను పనిలో పెట్టుకున్న నిందితులు.. ఇంటిలో బంగారం పోయిందని మైనర్ బాలికపై కేసు పెట్టడం జరిగిందన్నారు. చోరీకి గురైన బంగారం దొరికిందని బాలికను ఇంటికి పంపించిన నిందితులు అనంతరం.. మళ్లీ బంగారం చోరీకి గురైందని బాలికపై మల్దకల్ పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు చేయడంతో మనస్థాపానికి గురైన బాలిక ఆత్మహత్యాయత్నం చేస్తుందన్నారు. ఆత్మహత్యాయత్నానికి కారణమైన నిందితులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా గద్వాల నియోజకవర్గంలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ఇలాంటి ఘటనలు బీసి, ఎస్సి, ఎస్టీలపై చోటు చేసుకోవడం దురదృష్టం అన్నారు. మైనర్ బాలికను పనిలో పెట్టుకోవడం మరియు ఆత్మహత్యాయత్నానికి కారణమైన నిందితులను చట్టం వదిలిపెట్టకూడదన్నారు. అంతేకాక బాల కార్మిక వ్యవస్థకు సంబంధించిన అధికారులు బాల కార్మిక వ్యవస్థపై పూర్తిగా అవగాహన చేయకపోవడం ద్వారానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. మైనర్ బాలిక ఆత్మహత్యాయత్నంలో వీళ్లు కూడా బాధ్యులేనని తెలిపారు. ఘటన జరిగి 11 రోజులైనా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదన్నారు. అలాగే మాజీ జెడ్పీ చైర్మన్,కాంగ్రెస్ నాయకురాలు సరిత కూడా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు గద్దెపాగ మణికుమార్ ఉన్నారు.

## దేశీదారు పట్టుకున్న కాగజ్ నగర్ టౌన్ పోలీసులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సంఘం భస్తిలో దేశీదారు సీసాలను పోలీసులు పట్టుకున్నారు టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం తమకు అందిన పక్కా సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా సంఘం భస్తికి చెందిన అక్కపాక సాంభయ్య ఇంటిలో రూ. 1, 050ల విలువ గల 30 దేశిదారు సీసాలు లభ్యం అయ్యాయని అట్టి దేశీదారు సీసాలను స్వాధీనపరచుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు

## రామన్నపేట్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అక్షర విజేత, మోర్తాడ్**
బాల్కొండ నియోజకవర్గంలోని రామన్నపేట గ్రామ ప్రాథమిక సహకార సంఘం నందు మంగళవారం వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, వేల్పూర్ మండల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేల్పూర్ మండల వ్యవసాయ అధికారి, ఐకెపి అధికారి, ఐకెపి సీసీలు పూజ కార్యక్రమాలు నిర్వహించి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, రైతుల సంక్షేమాన్ని గుర్తుపెట్టుకొని గిట్టుబాటు ధర పంటలకు కల్పిస్తూ రైతుల సంక్షేమ, అభివృద్ధికై కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే, వరి ధాన్యాన్ని విక్రయించాలని వారు కోరారు. రైతులు పండించిన పంటను దళాలకు విక్రయించి మోసపోవద్దని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేసీఐ ఇందూర్ కు ఉత్తమ పురస్కారాలు





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి**
:జేసీఐ బంజారా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన 'గోవిందం' జోన్ కాన్ లో జేసీఐ ఇందూర్ మనోజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు అవార్డులు దక్కాయి. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సెల్ఫ్ డిఫెన్స్, జేసీఐ వారోత్సవాలు, పబ్లిక్ రిలేషన్స్, కమ్యూనిటీ డెవలప్ మెంట్, స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ, ఎడ్యుకేషన్ సపోర్ట్ విభాగాల్లో అవార్డులు అందుకున్నారు. అలాగే ఉత్తమ మాజీ జోన్ ఉపాధ్యక్షులుగా సెనేటర్ విజయానంద్ కు అవార్డు దక్కింది. జోన్ అధ్యక్షుడు గోవింద్ కంకాని, జోన్ డైరెక్టర్ శ్రేయ దీక్షిత్, రుబినా మదనీ, నిఖిల్, జోన్ అధికారులు సుచిత్ర కతూరి, బంగార్రాజు, నలరాపురం రాజు, గుంటి సంతోష్ అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులను జోన్ కో-ఆర్డినేటర్ నయన్, పూర్వ అధ్యక్షులు విజయానంద్, లావణ్య, నిపుణ్ అందుకున్నారు. అవార్డులు అందుకోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మనోజ్ కుమార్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే సత్యం రైతు సంక్షేమమే మా ధ్యేయం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**
మల్యాల మండలంలోని మల్యాల,రామన్నపేట, ముత్యంపేట,తాటిపెల్లి,బల్వంతపూర్ గ్రామాలలో వరి ధాన్యం ఐకెపి మరియు పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా ధ్యేయమని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని రైతులు వరి ధాన్యమును విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు కు 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. ప్రతి గింజ వరకు ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని,దళారుల మాటలు విని రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి,వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,ఎమ్మార్వో మునీందర్,కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఆదిరెడ్డి, రాంలింగారెడ్డి,ప్రకాశరెడ్డి,లక్ష్మను,శ్రీను,నేరెళ్ల సతీష్ రెడ్డి,వెల్మ లక్ష్మారెడ్డి,తిరుపతి,అంజిరెడ్డి,హరినాథ్,రామాంజనేయులు,వినయ్,రవళి,వంశీ,జలం,గంగాధర్,అనిల్,తిరుపతి,అరుణ్,సురేష్,ప్రశాంత్, వెంకటేష్ తదితరులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు యోగ ధ్యానం ముఖ్యం..

## జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్**
ఆరోగ్యవంత మైన జీవనశెలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగ, ధ్యాన ఆసనాలు, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఆర్యజనని అధ్యక్షులు అనుపమ రెడ్డి అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యం

# -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** నిజాంబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 23,24,34,37,39 డివిజన్ లలో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే, నగర మేయర్ దండు నీతి కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పలు డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చే శ్రద్ధ జిల్లా అభివృద్ధిపై లేదని





విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్, ఆ పార్టీ నిరుద్యోగులకు ఉపాధి తప్ప నియోజకవర్గం సమస్యలు గాలికి వదిలేసారని అన్నారు. నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యంగా పని చేస్తానని, అవసరమైతే ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర, కిషోర్, 34వ డివిజన్ కార్పొరేటర్ బూరుగుపల్లి కల్పన, మల్లేష్, 37వ డివిజన్ కార్పొరేటర్ ఉమారాణి, ముత్యాలు, 39వ డివిజన్ కార్పొరేటర్ నీచంగ్ లత, కృష్ణ, డివిజన్ బీజేపీ నాయకులు కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మంది ఐఏఎస్ ఐపీఎస్ లు పెద్దతండా గ్రామాని సందర్శించారు

**అక్షర విజేత మల్దకల్**
జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని పెద్ద తండా గ్రామ పంచాయితీలో నేడు ట్రైనింగ్ ఐఏఎస్ ఐపీఎస్ కలెక్టర్ 5 మంది గ్రామాన్ని సందర్శించి గ్రామంలో చుట్టుముట్టు పరిసరాలు అలాగే విద్య వైద్యం అంగన్వాడీ కేంద్రాలను విజుటు చేస్తూ విద్య భోధన పై మధ్యాహ్న భోజనం మరియు అంగన్వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం పిల్లల పట్ల ఆరోగ్యం తెలుసుకున్నారు మధ్యాహ్నం పిల్లలతో పాటు భోజనం అన్నప్రసన్న చేయటం మరియు అక్షర అభ్యాసం కుడా పిల్లలకు చెపించడం జరిగింది గ్రామంలో వీధి వీధి తిరిగి మనిషి జీవన విధానం తెలుసుకొన్నారు ఇందులో భాగంగా అన్నీ డిపార్ట్ మెంటు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు మరియు సంబంధించిన అధికారులను వివరణ అడిగితెలుసుకున్నారు ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐఏఎస్ లు ఐపీఎస్లు ఎంపిడిఓలు సెక్రటరీ ఎ.ఓ హెల్త్ ఆఫీసర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్చార్జి అధికారి మాజీ సర్పంచ్ తన్యా నాయక్ పాల్గొన్నారు.



# తప్పులను కప్పి పుచ్చుకోవడానికే కేటీఆర్ విమర్శలు
## -కేటీఆర్ ట్వీట్ పై రియాక్ట్ అయిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్ ట్వీట్ పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రియాక్ట్ అయ్యారు. రాష్ట్ర ఆదాయం ఏ అంశాల్లో తగ్గిపోయిందో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పు చేసిందని, ఆ అప్పుకు రాష్ట్ర రాబడిలో కేవలం 60శాతం మాత్రమే వడ్డీ కట్టడానికి సరిపోతుందన్నారు. ఇబ్బడి ముబ్బడిగా తీసుకొచ్చిన అప్పులతో ప్రజలపై భారం పడుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు వయాబుల్ కాదని తెలిసినా 1.20వేల కోట్లు బీఆర్ఎస్ ఖర్చు చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవసరం లేని చోట్ల కూడా బడ్జెట్లు పెట్టి తద్వారా కమిషన్లు దోచుకున్నారని విమర్శించారు. దీనివల్ల కేసీఆర్ కుటుంబం తప్ప తెలంగాణలో ఏ కుటుంబం బాగుపడలేదన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాపాలన జరుగుతుందని, హైడ్రా కూల్చివేతలో మీ ఎమ్మెల్యేలు కబ్జాలు చేశారనే విమర్శలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు కాంగ్రెస్ పార్టీ నేత అయినా వారి కట్టడాలు కూల్చివేసామని హైడ్రాకి తన, మన భేదాలు ఉండవన్నారు. ఎవరి కట్టడాలు అక్రమంగా ఉన్న కూల్చివేయడమే ప్రధాన ఎజెండా హైడ్రాదన్నారు....కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం - టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హత్య రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదని, ఎవరు ఎవరిని హత్య చేసిన,దాడులు చేసిన ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. హత్యపై కమిషనర్ తో మాట్లాడుతానని, దోషులను తక్షణమే శిక్షించాలని, హోత్య రాజకీయాలు ఎవరు ప్రేరేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.

# ఫోన్ సమాచారంతో కుటుంబాన్ని అదుకున్న ఎమ్మెల్యే నాయిని..
## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూత...

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ డివిజన్ బోడగుట్ట లో కొరివి పవన్ కళ్యాణ్ తండ్రి కొరివి ఐలయ్య కిరాయి ఉన్న ఇంట్లో తేది 21-10-24 వ రోజు రాత్రి 10:30 ని లకు విద్యుత్ గతం జరిగి ఇంట్లో ఉన్న ఫార్నిచర్ బట్టలు,టీవీ,వంట సామాగ్రి, ఇతర సామాన్లు పూర్తిగా దగ్ధం కావడంతో వెంటనే ఇట్టి విషయాన్నీ స్థానిక కాంగ్రెస్ పార్టీ లీడర్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది.వెంటనే ఎమ్మెల్యే స్పందించి స్థానిక ఎమ్మార్వో బాబు సింగ్,ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆదేశించినట్లు ప్రకటనలో తెలిపారు ,అందుబాటులో లేనందున ఫోన్ లో ఆ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వెంటనే ఎమ్మార్వో బావ్ సింగ్ స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి. వెంటనే 75 కిలోల బియ్యం,5వేల రూపాయలు అందించారు. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే. ప్రభుత్వం తరుపున మీకు వచ్చే సహాయ సహకారం పూర్తిగా అందిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా 47 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబన్ని ఆదుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్,ఇప్ప శ్రీకాంత్,దొంగలకుమార్ సిరిల్ లారెన్స్,వలిశెట్టి, సాయినాథ్ బబ్లు,సిలివేరు విజయ భాస్కర్,మేకమల్ల విష్ణు,గుగులోత్ సాయి కుమార్,ఎడ్ల వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్ష రాసి వర్షంలో ఇంటికి వెళ్తున్న యువతకి సిఐ మధు సాయం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
పరీక్ష రాసి వర్షంలో ఇంటికి వెళుతున్న యువతకి తన కారులో ఆమె ఇంటి వరకు దింపి సీఐ మధు సహాయం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల సీఐ ఎ.మధు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో గ్రూప్-1 పరీక్ష బందో బస్త్ విధిలో ఉండగా ఈ మద్యనే డెలివెరి ఆయిన ఒక యువతి పరీక్ష రాసి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో తన గవర్నమెంట్ వాహనంలో ఆమె ఇంటికి శేరిగూడ గ్రామం వరకు తీసుకొని వెళ్లి లిఫ్ట్ ఇవ్వడం జరిగినది. పోలీసు యొక్క మానవత్వం చూపించడం జరిగినది.



# ఎంజీఎంలో దొంగతనం
## సిసి పుట్టేజి ఆధారంగా నిర్ధారించిన వైద్య అధికారులు

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**



ఎంతో పేరుగాంచిన ఎంజీఎం హాస్పిటల్ లో నిన్న మంగళవారం రోజున బయోమెట్రిక్ యంత్రాలు, దొంగలు దొంగనిచ్చినట్లు సమాచారం,ఎంజీఎం భద్రత లో బయటపడ్డ డొల్లతనం, ఎంజిఎం హాస్పిటల్ లో రెండు బయోమెట్రిక్ యంత్రాలు దొంగిలించిన వ్యక్తులు అని ప్రకటనలో తెలిపారు,సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగతనాన్ని నిర్ధారించిన ఎంజీఎం వైద్యాధికారులు పోలీసులకు సమాచారం అందించిన ఆర్ ఎం ఓ, అధికారి ఔట్సోర్సింగ్ సంస్థకు నోటీసులు సిద్ధం చేస్తున్న వైద్యాధికారులు అని తెలిపారు.

# తపస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు



**అక్షర విజేత నారాయణపేట /మరికల్**
డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోరంజని, తపస్ మరికల్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్, శ్రీను, రాఘవేందర్, అనిత వివిధ పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన నూతన సీఐగా బుద్దే స్వామి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**



కొమరం భీం జిల్లా రెబ్బెన మండల నూతన సీఐగా బుద్దే స్వామి మంగళవారం నియమితులయ్యారు. సీసీ ఆర్ బిలో పనిచేస్తున్న స్వామిని బదిలీలలో భాగంగా రెబ్బెన తాండూరు రూరల్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్ గా బదిలీ చేశారు ఇక్కడ సీఐగా పనిచేస్తున్న ఎన్. చిట్టిబాబును హైదరాబాద్ మల్టీ జోన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు

## కొమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం
# చేయండి:ఆత్రం సుగుణక్క



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
జైనూర్ :ఈనెల 26న జైనూర్ మండలంలోని పాట్నాపూర్ గ్రామంలో నిర్వహించే కొమరం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విగ్రహావిష్కరణకు సంబందించిన కరపత్రాలను నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల సాధన కోసం,నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ విరోచితంగా పోరాటం చేశారని పేర్కొన్నారు ఆ మహనీయుడి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆదివాసులు మేధావులు విద్యార్థులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొమరం భీం విగ్రహావిష్కరణ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు